REG No M 2185 REG No N45

The First Telugu Bi weekly in Andra Desa, The only Telugu News Paper for H E H The Nizams Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు-దక్కన్

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౪ } ప్రమోదూత నామ సంవత్సర పుష్య శు॥ ౧ శనివారము 20—12—30 { సంచిక ౬౦

[illegible]

భగవద్గీతా రచన కాలము

(ఒక విమర్శకుడు)

[గత సంచిక తరువాయి]

బంకిమ చంద్రచటోపాధ్యాయులు గారు తమ కృష్ణ చరిత్రలో భాగవత శ్లోకాధారముపై కలియుగము ౧౨౦౦ వర్షములైన పిదప భారతయుద్ధము జరిగెనని వ్రాసిరి. వారు వ్రాసిన శ్లోకమును అర్థమును ఈ క్రింద పొందుపరచుచున్నాము:—

యదా దేవర్షయః సప్త మఘాసు విచరన్తి హి
తదా ప్రవృత్తస్తు కలిర్ద్వాదశాబ్ద శతాత్మకః.
[భాగ ౧౨-౨-౩౧]

అర్థము: పరీక్షిత్తు కాలమున ఋషులు మఘా నక్షత్రమందుండిరి. అప్పుడు కలి యారంభమై ౧౨౦౦ వర్షము లయ్యెను.

జగన్నాథప్రసాద చతుర్వేదిగారును దీనిని ప్రతిపాదించిరి.

నిజముగా భారతయుద్ధము కలి యారంభ మందైనది గాని తర్వాత కొంతకాలమునకు కాలేదు

కొందరు యుద్ధము కలికన్న ముందే జరిగినట్లు వ్రాసిరి వారు పరీక్షిత్తు జనన ప్రభృతి నందవంశమువఱకు గల రాజుల కాలము లెక్కించి తప్పుమయము ౧౦౫౦ - ౫౦ ౬౫౧ ౧౦౧౫ ౧౧౧౫ లేక ౧౫౧౦ వర్షములని చెప్పుచున్నారు. లేక ౧౦౦ వర్షములు తర్వాత చంద్రగుప్తుని కాలము గణన చేసి ఈతడు ౬౨౬ శకనుకన్న ౨౨౪౦ ముందు నాశనమొందిన యుద్ధసమయము నప్పటికి ౩౩౬౦ ౩౨౬౧ ౩౩౫౫ ౩౪౫౫ లేక ౩౭౫౦ అని తెలిపిరి. ఇందు భిన్నభిన్నాభిప్రాయములు కలవు. అందు కీ క్రింది శ్లోకములు చెప్పబడుచున్నవి:—

మహాపద్మాభిషేకాత్తు యావజ్జన్మ పరీక్షితః ఏక
వర్షసహస్రంతు ఇయం పంచాశదుత్తరమ్
[౫౦] మత్స్యపురాణము అ-౨౭౩
యావత్పరీక్షితో జన్మ యావన్నందాభిషేచనమ్
ఏతద్వర్షసహస్రంతు జ్ఞేయం పంచాశదుత్తరమ్ ||౪౦౯||
మహాదేవాభిషేకాత్తు జన్మయావత్పరీక్షితః
ఏకవర్ష సహస్రంతు జ్ఞేయం పంచాశదుత్తర ||౪౦౯||
[వాయు. అ ౩౭]

ఆరభ్యభవతో జన్మ యావన్నందాభిషేచనం
ఏతద్వర్ష సహస్రంతు శతం పంచదశోత్తరం ||౨౬||
శ్రీమద్భాగవతస్కం ౧౨ అ ౨

పై మత్స్య వాయు పురాణములందు మహాపద్మము అను శబ్దభేదము తప్ప మరేమియు లేదు. ఇట్లే విష్ణు శ్రీమద్భాగవతమందు జ్ఞేయం శతం బనుపదములు తప్ప వేరులేదు. మరియు మత్స్య వాయు పురాణములలో పంచాశదుత్తరం బనియు విష్ణు భాగవతములందు పంచదశోత్తరంబనియు కలదు. సమ్యక్ దృష్టికి భేదముగ పనులేదు గాని గణిత మందంతర మేర్పడుచున్నది. దీనిబట్టి భాగవత శ్లోకము శుద్ధప్రతిగా నైనట్లు తేలుచున్నది కొన్ని పరీక్షిన్మహారాజు జననము మొదలు నందునివరకు ౧౫౧౦ వర్షములగు చున్నవి విష్ణుపురాణమందు శతం కు బదులు జ్ఞేయం అని పాఠభేదమయ్యెను. పురాణములందిట్లు పాఠభేదము లుండుట సహజము. జరాసంధుని పుత్రుండగు సహదేవుడును అతని సుతుడగు మార్జారిడు మొదలుకొని బార్హద్రథవంశపు ౨౨ రాజులవఱకు ౧౦౦౦ వర్షములు రాజ్యమేలిరి. తర్వాత ప్రద్యోతవంశము ౫ రాజులై ౧౩౮ సంవత్సరములవఱకుండెను. శైశునాగవంశపు ౧౦ రాజులు ౩౬౦ ఏండ్లు రాజ్యమేలిరి. నందవంశములో ౯ గురు రాజులై ౧౦౦ ఏండ్లు ప్రభుత్వము చేసిరి, ఇవన్నియు కలసి ౧౫౯౮ అగును. ఇందుండి నందశక కాలము తీసిన ౧౪౬౮ మిగులును. [illegible] వంశము లేనట్లు తేలు చున్నది విష్ణుపురాణమందు శైశునాగవంశపు ౧౦ రాజులు ౩౬౨ ఏండ్లు ప్రభుత్వము చేసిరి. ఇట్లు సంఖ్యలందు [illegible] కలదు విష్ణుపురాణపు పాఠము ప్రస్తు[illegible]

శైశునాగ దశభూమి పాలా స్త్రీణి వర్షశతాని షష్ట్యధికాని భవిష్యన్తి

ఈ షష్ట్యధికాని యను పాఠమే సరియైనది ఏ పాశ్చాత్య గ్రంథములందట్లున్నది. ఇట్లు పాఠము ఒప్పుకొన్నపై లెక్కించిన బార్హద్రథవంశమునుండి మహానందవంశమువఱకు గల పైచూపిన సంఖ్యలు తప్పని యొప్పుకొనవలెను.

కొందరు మగధవంశీయుడగు సర్వార్థసిద్ధియను నందుని మహానందునిగా భావించియున్నారు. ఇది ఈతని బిరుదుకాని పేరుకాదు. చంద్రగుప్త విక్రమ భోజాదుల రీతి ఏతడును నొక రాజు. ఈ ఐతిహాసికుడు పౌరాణికమహాపద్మ మహాదేవ నందనాముడగు మగధాధీశ్వరుండు కాడు.

రస తరంగిణి యందు చూపిన వంశావళి సరిగా లేదని ముందే నివేదించియున్నాను. దయానంద స్వాములవారు తమ సత్యార్థ ప్రకాశ యందు కలిరాజ వంశావళిని ప్రచురపరచిరి గాని అయ్యది ఐతిహాసిక పురాణముల రీత్యా యుక్తముగా నున్నదనుట నిజము. సంపూర్ణ విమర్శకుడగు శ్రీమధ్వాచార్యులు తమ భాష్యమందు పరీక్షిత్తు మొదలు క్షేమకుని వఱకు ౧౦౦౦ వర్షములు యుధిష్ఠిర వంశము, బృహద్బలుడు మొదలు సుమిత్రునివరకు ఇక్ష్వాకు వంశము, జరాసంధుని పౌత్రుడగు మార్జారిడు మొదలు రిపుంజయుని వరకు బార్హద్రథ వంశము తర్వాత కలిశతాబ్దము ౧౧౩౮ వఱకు ప్రద్యోతన వంశము ౧౫౦౦ వఱకు శైశునాగులును పిదప నంద వంశమును పరిపాలనము చేసెనని వ్రాయుచు శాలివాహన విజయ కాలము కలి శతాబ్దము ౩౧౭౯ వర్షములని వ్రాసెను. శ్రీ ఆచార్యుల వారి మతాను సారము శాలివాహన శకముకన్న ౧౬౭౯ ముందు నంద రాజులున్నట్లు విశదమగుచున్నది. వితస్తిప్రభృతి ఇంగ్లీషు (సంవత్) ౧౯౭౬ విక్రమీయము వఱకు ౫౦౩౦ ఏండ్లగును. ఇందు కలి యారంభ కాలము లేక భారతాత్పూర్వ రాజుల కాలములో ౧౫౦౦ కలిపిన ౫౦౩౦ అగును.

ఆచార్యుల వారేదో యాధారముపై వ్రాసియుందురు. కల్యాణ మనను దీనినే ప్రతిపాదించెను. ఏ రామమిత్రుని యాధారముగూడ నితనికి కలదు.

మహానందుని కాల మీ క్రింది భాగవత శ్లోకముచే విదితమగును:—

యదా మఘాభ్యో యాస్యన్తి పూర్వాషాఢాం మహర్షయః
తదానందాత్ప్రభృత్యేవ కలిర్వృద్ధిం గమిష్యతి ||౩౨||

అర్థము: ఎప్పుడు మఘనుండి పూర్వాషాఢ యందు ఋషులు పోవుదురో అప్పుడు నందాది రాజుల కీడుగా నుండు కలియుగాభివృద్ధి యారంభమగును

మఘ మొదలు పూర్వాషాఢ వఱకు నక్షత్రములగును. భాగవతోక్త ప్రకారము ప్రతి నక్షత్రమును వదలుటకై ఋషులకు ౧౦౦ ఏండ్లు కావలెను ఇట్లు కలియారంభమందు ఋషులు మఘయందుండిన నందులకాలమున పూర్వాషాఢయందు ఋషులుండిరి గాన మధ్యంతరము ౧౧౦౦ ఏండ్లగును అని అందురు. కాలము లెక్క తప్పుగా నున్నది భాగవతమందు కలియని పేర ప్రస్తుత వంశముగా కాదు. శైశు నాగ వంశీయ ప్రథమ క్షితీశుడగు నందనాముని గాను వ్రాయబడి యున్నది. నంద వర్గమను కాలములో కలియారంభమయి ౧౧౦౦ సంవత్సరములై యుండెను. దీని వల్ల పౌరాణిక నందుని కాలమేర్పడక పూర్వోక్త కాలమే సిద్ధించుచున్నది.

కీ. శే. లోకమాన్య బాల గంగాధరతిలక శంకర బాలకృష్ణ దీక్షితులు. చింతామణి వైద్య డా|| భండార్కర్ గ్వాలియర్ ఆప్టే గారలు గ్రహచారము సరిగా లేదని లెక్క పెట్టుటకు అస్పష్టముగా క్రీ. పూ. ౫౦౦ వర్షములకు గీతా రచన యయ్యెనని తెలిపిరి. విలన ప్రబంధకారులు చిత్రవిచిత్ర సవాది వర్ణ వర్ణన సల్పినట్లు భారతమందు గ్రహాది వర్ణన కలదు. దీని వల్ల సరియైన కాలము తేలుట కష్టముగా నున్నది. ఉదాహరణము క్రింద గాంచవలెను...

మహా భారతము అను శాసన పర్వము ౭౮ అధ్యాయములో కృత్తికా మొదలు ౨౭ నక్షత్రములందు వివిధ దానక్రమము కలదు, ౬౪|| లో [illegible] నక్షత్రములని మరియు ఈ నక్షత్రములు అశ్విని నుండిగాక కృత్తిక నుండి గణన మున్నది. కొందరు దీని బట్టి అయనాంశము కృత్తిక నుండి లెక్కించుచున్నారు. ఇది సరిగాదని [illegible] గ్రంథములు ప్రమాణ మిచ్చుచున్నవి తరువాత వ వ ౧౧ అ లో భీష్ముడు యుధిష్ఠిరునితో చంద్రవ్రతుని వరణ చేయుచు మార్గశిర్ష శుక్ల ౧ మూలా నక్షత్రము మొదలు లెక్కించ [illegible] యాకారము గూడ గలదు. ఇప్పటికిని మార్గశిర్ష శు ౧ మూలానుండి రోజు మొదలగు చున్నది ఇట్లే వన పర్వము ౨౩౦ అ, ౧౦ శ్లో మందు రోహిణి మాహాత్మ్యపూర్వ మేవం సంఖ్యాసమాధనత అనియు మరియు ఆదిపర్వము ౩౧ అ . ౩౭ శ్లో లో ప్రశ్రితవిజ్ఞ పూర్వాణి నక్షత్రాణి దర్శనః అని కలదు. వీని యాధారముపై లోకులు రోహిణిలో మేష. సంహారము ప్రమాణముండుట వాయణము నగు నిచెప్పుదురు. ఇట్టియాధారములపై సరియైన కాలమేర్పడ జాలదు.

మహాభారతము ఆది పర్వము ౧౯ అ, శ్లో. మందు వారములు వెన [illegible] శ్లో రాశి మొదలగు వాని వర్ణముండగా మనవారు గ్రీకులనుండి తెలిసిన దనుటా శ్చర్యము! ఇంతియేగాక "ఏవం సమభ్ర కాల విచేకము" అనుట ౩౨౪ లో [illegible] ఇట్లే నిర్ణయాన్ముని [illegible] నిర్ణయ సింధ్వాది ప్రామాణిక గ్రంథములందు వార పక్షాది చర్చకలదు. ఇవి వీని యాధారముపై భారత రచిత కాల మేర్పడదు.

మహా భారతము [illegible] సింహాశాది ద్వీపము లందున్నట్లు తెలియు చున్నది. ఆశ్వలాయన గృహ్య సూత్రములందు గీతా శ్లోకముల పాఠము భావార్థము కనబడు చున్నది. ఈ సూత్రకాలమును గూర్చి స్వదేశ విదేశ విద్వాంసులందరు క్రీ. పూ. సుమారు ౪౦౦ వత్సరములక్రితమని నివేదించిరి, ఇక విపుడు అలెగ్జాండరు కాలములో నున్న మగధ యొక్క సర్వార్థ సిద్ధ నాముడే పౌరాణిక మహానందుడన్న విశ్వసింపవచ్చును. లేక ఏ మహా భారత యుద్ధము కలియారంభమందైనదో ఏ మహా భారత రచన బౌధ ఆశ్వలాయనునికన్న ముందైనదో అది భారతమునకు తర్వాత చిరకాలములోనైన దన్న సందేహమేమి? ధర్మజుని ప్రపౌత్రుడగు జనమేజయునకు భారతము వినిపింపబడెను ఆ భారత రచన కాలము యుద్ధానంతర మేక శతాబ్దమైన కాదనిన నమ్మవచ్చును.

కావున మహా భారత యుద్ధమయి ౫౦౦౦ లేల సంవత్సరము లైనది, అప్పుడు జ్యోతిష్య ప్రకారము ఋషులు మఘా నక్షత్రమందుండిరి పై ప్రమాణములను బట్టి కలియారంభమందే యుద్ధము జరిగెననియు అప్పుడే గీతోపదేశము చేయబడెననియు అనంతరమే భారత రచనము జరిగెననియు తేలుచున్నది

నేటికి [సంవత్] ౧౯౭౬ విక్రమీయములో కలి శతాబ్దము ౫౦౩౦ వర్షములు. ఇదియే గీతోపదేశ కాలము తర్వాత భారత రచన మయ్యెను

దీని గూర్చిన తిలకుగారి మతము లోకమాన్యుల [illegible] విశదీకరించెదను.

బ్రిటిషుసామ్రాజ్యవాదుల వైఖరి

(బ్రిటిషు ప్రభుత్వాభిమాని)

సర్ విన్స్టన్ చర్చిలుగారు కన్సర్వేటివు పార్టీ ప్రభుత్వకాలమున విదేశ మంత్రిగా నుండిరి. వీరు నిష్కపట స్వభావులు. తమ భావములను దాచిపెట్టి ఇతరులను మాయలో బడవేసి చిక్కులలో వేయువారు కారు. వీరిటీవల భారత సామ్రాజ్య సంఘమునందు హిందూదేశముపై బ్రిటిషువారికిగల యాధికార ప్రాబల్యమును నిరూపించుచు కొన్ని విషయములను నిష్కపట్య స్వభావముతోను నిర్భీక మోటముతోడను వాక్రుచ్చిరి. వీరి వాక్యము లివివరకు రౌండుటేబిలుసభ వలన భారతదేశమునకు ఎన్నో హక్కులు సంప్రాప్తించునని గంపెడాశ పెట్టుకొనియున్న మితవాదులకును, గోడమీదిపిల్లి వాటముగా సంపూర్ణ స్వాతంత్ర్యవాదులుగా నుండకను, మితవాదులుగా నుండకను ద్వంద్వపక్షములలో చేరియున్న వారికిని అతిశయాశ్చర్యము గల్పించెను. వీరిట్లు నుడివినది యొక సత్యాయమేగాదు. రౌండుటేబిలు సభ సమావేశమునకు పూర్వముగూడ నటులే వాక్రుచ్చిరి. వీరు తమ యుపన్యాసమునందు భారతదేశముపై తమకు గల హక్కులను వదలుకొను సంకల్పము బ్రిటిషు వారికి లేదనియు, గాంధీగారి యుద్యమమును పూర్తిగా నణచివేయవలయుననియు హిందూదేశమందు కలవరము కలుగజేసిన కాంగ్రెసువారిని కఠినముగా శిక్షింపవలయుననియు, ఇట్టివారిపై నిర్బంధ ప్రయోగమును విరివిగా వ్యాపింపజేయవలయుననియు, హిందూదేశము బ్రిటిషు చక్రవర్తి మకుటమునకు తేజోరాశియైన మాణిక్యమనియు నిట్టిదేశమును బ్రిటిషువారెన్నటికిని వదలుకొనజాలరనియు రౌండుటేబిలు సభకు హిందూదేశమునకు స్వపరిపాలన మొసగు నధికారము లేదనియు నొక్కి వక్కాణించిరి. వీరు నిష్కపట్యముగ అన్ని విషయములను తెలిపినందులకు భారతీయులు వీరిపట్ల కృతజ్ఞత గనుపరుపవలయును. వీరి పల్కులు గాఢ నిద్రయందు మునిగియున్న భారతీయులను మేల్కొలుపును. వీరు నుడివినట్లు బ్రిటిషువారికి హిందూదేశమును వదలుకొను సంకల్పము లేదనుట నిశ్చయమే. భారతదేశము వంటి మాణిక్యమును బ్రిటిషువారు వదలుకొందురా? మాయమర్మముల చేతను, కల్లబొల్లి మాటలచేతను వృథా కాలము జరుపబడుచున్నది. రౌండుటేబిలు సభా తుదిఫలితము "ఏమిరా — అనిన ఎప్పటియాట" వలెను న్నది. ఇట్లు జరుగుననుటకు ప్రధానమంత్రులు హిందూదేశ ప్రతినిధులను సంబోధించుచు పలికిన "మీరును మేమును నల్లజండాల స్వాగతమును బడయుదుము"ను వాక్యే సాదృశ్యము.

భారత దేశమునందిప్పుడు నిర్బంధ ప్రయోగము జరుగుటలేదని చర్చిల్‌గారికింకను చింతయేగలదు. ఇంచుమించుముప్పది వేల రాజకీయ నిర్బంధితులు కారాగృహములలో మ్రగ్గుచున్నను వీరికింకను తృప్తి గలుగలేదు. ఇన్నివేలమందిని చెరసాలలో నుంచిన భారతీయుల భావములందేమైన మార్పుగలిగెనా? లేదు. అంతకంతకును వారికి స్వాతంత్ర్య సంపాదనేచ్ఛ అభివృద్ధియే యగుచున్నది. దీనిచే నిర్బంధప్రయోగము హెచ్చిన కొలది స్వాతంత్ర్య సంపాదనేచ్ఛకూడ వృద్ధియగునని విదితమగుచున్నది. కావున నికముందైనను నిర్బంధప్రయోగము వలన నేమి లాభముండును?

చర్చిల్‌గారి గడబిడలచే మితవాదుల యభిప్రాయములు మారునేమోయనియు, రౌండుటేబిలు ప్రతినిధుల భావములందుపరివర్తనము గలుగునేమో యనియు బ్రిటిషు రాజకీయ వేత్తలు భయపడుచున్నారు. భయపడుటయే గాక చర్చిల్ గారిపై నిరసన భావమునుగూడ గనపరచుచున్నారు. హిందూదేశమునిన కంటకముగా భావించు లండను టైమ్సు పత్రిక వీరి నధిక్షేపించుచు కలకత్తాలో బాంబులవేయు వారికిని, రాజకీయ ద్వేషుల మర్మగర్భితములైన వాక్కులను బాంబులతో భేదించి నిష్కపటముగాపల్కిన చర్చిలుగారికినిసరి పోల్చెను. వీరి యభిప్రాయమునకెట్టి విలువలేదని కూడ కొట్టివేసెను. లాన్సుబరీగారు సౌభ్రాతృత్వము నెలకొన వలయుననియు నుడివిరి. కాని వీరివాక్యములను నాచరణ కెట్లుదేవలయునో తెలియదు, వినను వారికి బొంబాయిలో గావించుచున్న లాఠీ ప్రయోగమును సకల దిశలను నిరంతరము వాయువేగ మనోవేగముతో పరుగెత్తుచున్న నిర్బంధప్రయోగమును, మధురభాషణములచేతను, మర్మకార్యములచేతను నిండియున్న అర్డినెన్సులును సౌభ్రాతృత్వ భావమునే వెల్లడించుచుండవచ్చును. కావున వీరు సౌభ్రాతృత్వ భావమునే గనుపరుప దలచినచో వెంటనే నిర్బంధప్రయోగము నాపివైచి, రాజకీయ ఖైదీలను విడిచివేయుట వసరమై యున్నది.

ఇంతియకాక బ్రిటిషు రాజకీయ వేత్తలును, ప్రధానామాత్యులును, చర్చిల్‌గారి ప్రసంగమును నిరసించినంతనే భారతీయుల హక్కులొసగుటకు వారికి గాఢమగు చేమయున్నట్లువిశదముగాజాలదు. నిజముగ వారు భారత దేశమునకును, బ్రిటనుకును, మేలుచేయదలచిన వెంటనే భారత దేశమునకధినివేశ ప్రభుత్వమొసగవలయును. లేనిచో లాభమిసుమంతయు నుండజాలదు.

విశేషములు

ఒక పౌను రేడియం తయారుచేయుటలో రేడియం టిగల మొత్తము మీద 300,000 ల మైళ్ల ప్రయాణము నొనర్చునని అంచనా వేయబడినది.

• • • •

నగలను నిరసించుచుండిన ఆధునిక పాశ్చాత్య స్త్రీలు యిటీవలనే తమదృష్టిని నగల వైపునకు త్రిప్పినారు. పొడుగటి లోలకులను ధరించుట యిటీవలనే ఆచారమగుచున్నది.

• • • •

మెసపొటేమియాయందు యిటీవల త్రవ్వబడిన శిలాశిల్పము గుర్రపుపందెములు ౩౬౦౦ యేండ్లనుండియు సాగుచున్నట్లు తెలియుచున్నది

• • • •

గుర్రములను పెంచుటలో ఫ్రెంచివారికన్న అంగ్లేయులే యెక్కువ నేర్పును కనుపరచియున్న కారణమున ఫ్రాన్సుదేశమందలి గుర్రపుశాలలన్నిటియందును అంగ్లేయులే నియమింపబడుచున్నారట.

• • • •

బ్రిటను వందల ఎకరముల జల్లా యందొక ప్రత్యేకపు ఆవరణయందు వైజ్ఞానిక యోగములకు గాను ౨౦౦౦౦ ల ఎలుకలు పెంచబడుచున్నవి.

• • • •

బ్రిటనులో ప్రస్తుతమునకు 4 మొకలు, 5 కేసులకు వివాహ విచ్ఛేదనములు జరుగుచున్నవి.

• • • •

ఒక లండను నగరములో ప్రయాణికులు నగరమందలి అన్ని ప్రాంతములను గాంచిపోవుటకు గాను తిరుగు మోటారుబస్సులు ౫౦౦౦ ఉన్నవి. ౧౦౦ కోట్ల నాలుగ ప్రయాణములను ౪౦౦ మైళ్ళ ట్రాములు మొదలగు ౨౫౦౦ ట్రాముబండ్లు ప్రతి దినము తిరుగుచుండును.

• • • •

అమెరికా దేశములు ప్రతిసంవత్సరము ప్రదర్శనములాదిగాక వానిమీద ౨౫ కోట్ల ౦౦౦ ౦౦౦ పౌనులు ధనము వెచ్చించుచున్నవి. ఈ మొత్తములో ౫౦ లక్షల పౌనులు సినిమాక్రింద వెచ్చింపబడుచున్నవి. మిగిలినది మోటారు సైకిళ్ల క్రింద వినియోగింపబడుచున్నదని ప్రకటింపబడినది.

• • • •

అమెరికా దేశమందలి యొక స్త్రీ నగల జీవితము గురించి పరిశోధనలను గావించినది. నగల వలన ప్రజలకు నెంతటి యెక్కువ బాధ కలుగుచుండుట లేదని ఆమె ఒక వ్యాసమందు వ్రాసియున్నది.

• • • •

ప్రపంచమందలి అన్ని భాగములలో త్రవ్వబడిన బంగారముయొక్క విలువ ౨౦౦,౦౦౦౦౦౦౦ ల పౌనులని నిర్ణయింపబడినది.

• • • •

ఇంజనీరింగు శాఖయందు ప్రత్యేక కృషి నొనరించు స్త్రీల సంఖ్య ఇంగ్లాండు నందెక్కువగ నున్నది. ఒక స్త్రీ ఇంజనీర్ల సంఘమందు రెండు వందల మంది సభ్యురాండ్రున్నారు.

శ్రీ ఎ. [illegible] పాశ్చాత్య [illegible] స్త్రీ [illegible] దేశము [illegible] కారణమున [illegible] ప్రభుత్వ [illegible] చేయుచున్నది

సమాఖ్యాస్వరూప నిర్ణయోప సంఘపు రిపోర్టు

సాంకే ప్రభుని శీర్షికలలో మొదటి మూడింటిని గూర్చి తాత్కాలిక నివేదిక ప్రకటింపబడుట.

లా. సాంకే ప్రభునియధ్యక్షత క్రింద నిర్ణయోప సంఘము [illegible] సమావేశ మయినప్పుడు ఆ సంఘము చేత చర్చింపబడుటకై తయారు గావింపబడి యుండిన శీర్షికలలో మొదటి మూడింటిని గూర్చియు తాత్కాలిక నివేదిక యొకటి తయారుచేయబడెను. మొదటి మూడు శీర్షికలలో ఫెడరేషను (సమాఖ్య)లో ముఖ్యాంగములు [illegible] (సమాఖ్య) శాసనసభ లక్షణము [illegible] శాసనసభ [illegible] 3 [illegible] అధికారములు [illegible] స్వరూపము [illegible] రౌండుటేబిలు సమావేశము [illegible] నివేదిక సమర్పింపబడెను. నివేదికయందలి సిఫార్సులు చాల జాగ్రత్తగా ఆలోచింపబడి గావింపబడినవే. కాని యవి కేవలము తాత్కాలిక మయినవే. ఇప్పుడు పరిశీలింపబడిన సమస్యలు ఇతరములగు దృక్పథముల నుండి పరిశీలించి వానిపై గావించు నిర్ణయముల ననుసరించి యీ సిఫార్సుల రూపమందుగాని లేక తాత్పర్యమందుగాని మార్పు నలసిన యవసర మేర్పడవచ్చును. కేంద్ర ప్రభుత్వము అనగా సమాఖ్య ప్రభుత్వము యొక్క కార్య నిర్వాహక, శాసన [illegible] అధికారములు మున్నగు వానికి సంబంధించిన [illegible] శీర్షికయును ఉపసంఘమువారికి [illegible] బడెను గాని [illegible] శీర్షికయగు సమాఖ్య కార్య నిర్వాహక [illegible] సంబంధము [illegible] విశాల సమస్యలను తప్పించుటకు వీలు లేదని అవినాభావ సంబంధ మున్నదని వారభిప్రాయపడిరి. వచ్చేవారము రౌండు టేబిలు సమావేశము మరల జరుగునప్పుడు పై రెండు శీర్షికల పైన ప్రత్యేక నివేదిక గావింప నుపసంఘమువారు కోరబడవచ్చును.

చాల ప్రోత్సాహకరమగు సంగీకారము

మొదటి మూడు శీర్షికల విషయములోను మిక్కిలి ప్రోత్సాహకరమగు [illegible] యుపసంఘపు నివేదిక సూచించుచున్నది. సమాఖ్య యొంతవరకు జరిగినను ప్రత్యే[illegible] ఒప్పియు సంస్థానాధీశ్వరులును [illegible] సంస్థానాధీశ్వరు[illegible] పట్టుదలగల [illegible] సంస్థానము[illegible] విషయములో వారు చాల స్వార్థత్యాగమును గావింపవలసియుండు [illegible] ఉపసంఘసభ్యులు గుర్తించియున్నారు. [illegible] ఇండియా యొక్క [illegible] కాని, శాసనము [illegible] స్వరూపమును గల [illegible] గొప్ప బాధ్యతలను [illegible] రాజ్యాంగ [illegible] బ్రిటిషు ఇండియా ప్రతినిధులుగల సమాజమును సంతోషముతోడ వారు గుర్తించెదరు. తమ తమ సంఘముల [illegible] ఇండియా యొక్క [illegible] ప్రాముఖ్యము [illegible] చున్నారు. అటుల [illegible] ఔదార్యము కల్గియున్నపుడే, పరస్పర భేదములు [illegible] సమన్వయింపబడుటకు వీలుండునని వారు దృఢముగ నమ్ముచున్నారు.

[illegible] వెల్లడియగుట కవకాశము

[illegible] సమాఖ్యయందు [illegible]

సమాఖ్యాంగములు

బ్రిటిషు ఇండియాలోని రాష్ట్రములును ఫెడరేషనులో (సమాఖ్యలో) చేరుటకు సమ్మతించిన సంస్థానములును దీనికి అంగములుగా నేర్పడవలెను. ఒకవేళ చేరదలచిన సంస్థానములను చేర్చుకొనుటకు అవకాశ ముండవలయునని యీనివేదిక యందు గలదు.

బ్రిటిషు ఇండియాను సంబంధించినంతవరకు కేవలము ఏర్పడు ఫెడరల్ రాజ్యాంగ[illegible]ము. బ్రిటిషు ఇండియా గవర్నమెంటుగా నుండదు. బ్రిటిషు ఇండియా గవర్నమెంటు నుండి విడిపోయి, స్వపరిపాలనము బడయుచున్న రాష్ట్రీయ ప్రభుత్వముగా కూడ నుండదు. ఫెడరేషను నేర్పాటు చేయుటకు ఇప్పుడు క్రొత్తగా నూతనరాజ్యాంగ విధానము నేర్పరుపవలసియుండును. ఈ రాజ్యాంగ విధానమునకు చెందవలసిన యధికారములు కొంతవరకు సంస్థానములనుండియును, కొంతవరకు ఇండియా రాష్ట్రీయ ప్రభుత్వముల నుండియు లభింపవలసి యుండును. బ్రిటిషు సార్వభౌమునకు ఫెడరేషను లభింపజేయు నిమిత్తము సంస్థానాధిపతులు తమకుగల యధికారములను కొంతను సార్వభౌమునకు వశపరచవలసియుండును. ఇండియా ప్రభుత్వముగాను రాష్ట్రీయ ప్రభుత్వములును యిప్పుడు తమకుగల యధికారములలో కొన్నిటిని ఫెడరేషనుకు మార్చవలసి యుండును.

"ఫెడరల్ శాసన నిర్మాణమునకు రెండు ప్రత్యేక శాసనసంఘము లుండవలయును" ఈ రెండు సంఘములందును బ్రిటిషు ఇండియా ప్రతినిధులును సంస్థాన ప్రతినిధు లుండవలయును. ఈ రెండు సంఘములందును సంస్థానముల ప్రాతినిధ్య మెటులుండవలసినదియు ఇదివరకే నిర్ణయింపవలసి యుండును. ప్రభుత్వ శాఖలు ఎంతవరకు ప్రభుత్వాయత్తముగ నుండునో, అంతవరకును సార్వభౌముని ప్రభుత్వము కూడా యీ రెండు సంఘములందును పాల్గొనుచుండవలసినదియై యుండును. ఈ రెండు సభలయందును [illegible] భేదము సంయుక్త సమావేశమునందుగాని యితర విధముననుగాని నిర్ణయింపబడవచ్చును. కార్యనిర్వాహక వర్గమును గూర్చి యీవల చర్చింపవచ్చునని నివేదిక సూచించుచున్నది.

ఈ నివేదికలోని [illegible] భాగములో ఫెడరల్ శాసనసభలయొక్క యధికారములను గూర్చి వివరింపబడెను. తాత్కాలికముగ [illegible] విషయములను ఫెడరల విషయములుగ నిర్ణయించి యీపట్టిక [illegible] చేర్చబడెను. ఈ [illegible] విషయములను గూర్చి చట్టములను తయారుచేయుటకు శాసనాధికార ముండునను నమ్మకముతో యీ పట్టిక తయారుచేయబడెను. దేశరక్షణ, విదేశ విషయములు మున్నగు కొన్ని విషయములుకూడ ప్రస్తుత యీపట్టికలో చేర్చబడెనుగాని భారతదేశమందలి కార్యనిర్వాహక వర్గమునకును సార్వభౌమునికిని గల సంబంధమును గూర్చిన సమస్యతో ఈ విషయములు చేరియున్నవి గాన వీనిని గూర్చి ప్రత్యేకముగ ఆలోచింపవలసియుండెను. ఇటువంటి [illegible] యితర విషయములనుకూడ యీ పట్టికలో చేర్చబడియున్నవి. ఉపసంఘమువారు సూచించిన యీ విషయములను చర్చించుటలో వీనిని రెండువిధములుగ విభజింపవలసియుండును. (1) చట్టనిర్మాణము (2) పరిపాలనావిధానము. ఈ దృష్టితోనే యీపట్టికలో విషయములు విభజింపబడియున్నవి. ఏ విషయములను గూర్చిన పద్ధతులపైని పరిపాలనాధికారము మాత్రము ఫెడరల్ గవర్నమెంటుకే యుండవలయునని సంస్థానాధిపతు లంగీకరించెదరో అట్టి విషయముల పరిపాలనాధికారము తామే వహింపవలయునని యేకారణము వలననైన వారు కోరనెడల [illegible] సభాకారమును వహింపుటలో ఫెడరల గవర్నమెంటును, తాము కలిసి చేసికొను నిబంధనలను పద్ధతులను [illegible] వ్యవహరింపవలసి యుండును. [illegible] పరిస్థితు లేర్పడినచో ప్రస్తుత మనుసరించుచున్న విధానమునందు మార్పులెంత తక్కువగా చేయబడిన నంత మేలు చేకూరగలదు. ఇట్టి విషయములలో సంస్థానాధిపతులయొక్కయు ఫెడరల్ గవర్నమెంటుయొక్కయు అధికారములు స్పష్టముగ నిర్వచింపబడవలెనని [illegible] ఫెడరల్ గవర్నమెంటు [illegible] విషయములను గూర్చియు [illegible] విషయములను గూర్చియు శాసనములు [illegible] యుండవలెనని [illegible] అభిప్రాయపడుచున్నారు.

ఆంధ్ర స్త్రీల సాంఘికసభ

ఈ మహాసభ డిసెంబరు [illegible] తేదీలయందు [illegible] పట్టణమున [illegible] లక్ష్మీదేవి [illegible] అధ్యక్షత క్రింద [illegible] ఈ క్రింది తీర్మానములు అంగీకరింపబడెను.

ఈ తీర్మానములలో [illegible] తీర్మానము తప్ప మిగతవన్నియు ఏకగ్రీవముగ అంగీకరింపబడెను.

1 శారదచట్టము [illegible] బాల్యవివాహములు [illegible] ఆచరణలో పెట్టుటకు [illegible] తగిన ప్రచారము చేయవలెనని ఈ సభవారు ప్రజలను కోరుచున్నారు.

ఈ చట్టములో [illegible] అటువంటి మార్పులలో ఈ [illegible] బాల్యవివాహము చేసినవారికి [illegible] 100 రూ [illegible] 100 రూ [illegible] ఈ సభవారు కోరుచున్నారు.

2 స్త్రీవిద్యావ్యాప్తికిని దేశాభ్యుదయమునకు [illegible] ప్రతిబంధకముగ నున్న గోషాపద్ధతిని తొలగించుట అత్యవసరమని ఈ సభవారు వాక్కాణించుచున్నారు.

3 సంఘగౌరవమునకు హానికరమగు వరకట్నములను [illegible] సభవారు [illegible] చున్నారు.

4 ఇప్పటికిని మన దేశములో అస్పృశ్యతా దోషము ప్రబలముగా నుండుట [illegible] పాఠశాలలు సత్రములు దేవాలయములు బావులు చెరువులు మున్నగు ప్రదేశములకు ప్రవేశము కలుగచేయు విషయములో అంటరానివారికిగల నిర్బంధములన్నిటిని తొలగించి హిందూసంఘమునకు [illegible] హిందువులలోని [illegible] అట్టి నిర్బంధములను తొలగింప ప్రయత్నించు వారికి [illegible] సహాయము చేయుటకు [illegible] ఈ సభవారు తెలుపుచున్నారు.

5 పల్లెటూళ్ళ [illegible] చాల అవసరము [illegible] ప్రతిజిల్లా [illegible] వారివారి జిల్లాలయందు తగిన ప్రచారము [illegible] ఈ సభవారు [illegible] చుచున్నారు.

6 మద్యపాన నిషేధవిషయమై [illegible] ప్రజలలో [illegible] అభిప్రాయము కలుగుచున్నందుకు సంతోషము వెలిబుచ్చుచు [illegible] ఈ సభవారు అభిప్రాయపడుచున్నారు.

7 స్త్రీలకు ఆస్తిలో పురుషులతో పాటు సమాన హక్కులు [illegible] భర్త ఆస్తిపై భార్యకు సంపూర్ణాధికార ముండవలెనని తీర్మానించుచు [illegible] గవర్నమెంటు యీ విషయములో చేయుచున్న కృషికి ఈ సభవారు అభినందనము అర్పించుచున్నారు.

8 వివాహవిచ్ఛేద విషయములందు స్త్రీ పురుషులకు సమాన హక్కు లుండవలెనని యీసభవారు తీర్మానించుచున్నారు.

ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు దీనిని తీవ్రముగ ఆక్షేపించిరి. ఈ తీర్మానమునకు అనుకూలముగ [illegible] గురును ప్రతికూలముగ [illegible] గురును ఉండిరి. అధ్యక్షురాలు తీర్మానము [illegible] వోటునిచ్చి తీర్మానమును రాబోవు సమావేశమునకు ప్రవేశపెట్టుటకై సలహానిచ్చిరి.

9 వితంతువులకు, రోగులకు అనాథ శరణాలయములు దేశమందెక్కువగా కావలసియున్నవి. [illegible] ఇతర దేశములందువలె మన దేశమునందుకూడ శరణాలయములు స్థాపించుట అవశ్యకమని యీసభవారు తీర్మానించుచున్నారు.

11 [illegible] వితంతుబాలికలు [illegible] వారికి తల్లిదండ్రులు [illegible] వివాహము చేయవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు.

12 ఆంధ్రదేశము [illegible] ఎక్కువ ప్రతినిధులు అఖిలభారత మహిళా సభకు పోవలసి యుండును [illegible] ఎక్కువ ప్రతినిధులు పోవుటకు [illegible] మండలమునకు ప్రత్యేకముగా ప్రతినిధుల [illegible] ఉండుట అవసరమని ఈ సభవారు తీర్మానము చేయుచున్నారు.

గోలకొండపత్రిక

ప్రమోదూతనామ సం॥ పుష్య శు॥ ౧

శనివారము

వాక్స్వాతంత్ర్యము

మానవుని జన్మహక్కులలో వాక్స్వాతంత్ర్యము ఒకటని నిర్ణయింపబడినది (౧) వాక్స్వాతంత్ర్యము, ముద్రణాస్వాతంత్ర్యము (౨) సభాస్వాతంత్ర్యము (౩) సంఘస్వాతంత్ర్యము, మున్నగు ముఖ్య ప్రాథమిక హక్కులు లేని దేశము నాగరికత కెత మోదూరమున్న దేశములో పరిగణింపబడుచున్నది ఈమూడు హక్కులు మానవునికి సహజమైనవి గాన వీని నిరోధించు పరిపాలనా విధానమును నిరంకుశ ప్రభుత్వముగ తలంపబడు చున్నది

యూరోపు అమెరికా ఖండములయందు వాక్స్వాతంత్ర్యమునకును ముద్రణాస్వాతంత్ర్యమునకట్టి నిరోధములు కల్పింపబడలేదు కాని దురదృష్టవశమున భారతదేశమునందే ప్రజలకుగల ఈ ప్రాథమిక హక్కులకు నిర్బంధములు కలిగింపబడుచుండును అయినను బ్రిటిషు ఇండియాలోని పరిస్థితులకును, స్వదేశ సంస్థానములందలి స్థితిగతులకును, చాల తారతమ్యము గలదు అందు స్వదేశ సంస్థానములలో నాయకమణి యనదగు నిజాం రాష్ట్రము లోనిపద్ధతులు కొన్ని సమయములయందువిచిత్రముగ గన్పట్టు చుండును

నిజాం రాష్ట్రమున ప్రజలకుగల వాక్స్వాతంత్ర్యమునకు ప్రతిబంధకము గల్పించుటకై ౧౩౩౯ ఫసలీ దైమాసు ౧౭వ తేదిన ప్రభుత్వమువారి రక్షకశాఖా కార్యదర్శి కార్యాలయము (మహాకమే మోతెమదీ కోత్వాలి) నుండి ౫౩ సంఖ్యగల గస్తీ జారీ చేయబడినది అనగా ఈ విచిత్రపుగస్తీ అమలులోనికి వచ్చి పదమూడు నెలలయ్యెను ఈ కాలములో జరిగిన మహాసభలయందు దీనినవెంటనే రద్దుచేయ వలసినదని ఏకగ్రీవముగ తీర్మానింపబడెను కాని ఫలితము మాత్రము చెవిటివాని ముందు శంఖమూదినట్లైనది.

ఈగస్తీ వలన ప్రజాహిత సంస్థలకును, వక్తలకును, అవరోధము కలుగుచుండుట చేతను, అప్పుడప్పుడు జరిగిన ప్రత్యేక సంస్థల వార్షిక సమావేశముల యొక్క తీర్మానముల వలన ప్రయోజనము లేకుండుట చేతను, ఆంధ్రజన కేంద్రసంఘము వారు రాష్ట్రము నందలి అన్ని ప్రజాహిత సంస్థల పక్షమున వాక్స్వాతంత్ర్యమునఅరికట్టునట్టి ౫౩ నెం గస్తీ జారీ చేయబడిన తేదినాడు బహిరంగసభ జరిపి ఈగస్తీని రద్దుచేయుటకు గాను దయామయులగు ప్రభుత్వము వారిని ప్రార్థించుటకై సూచించిరి తదాను సారము హైదరాబాదు నగరము నందలి ప్రజాహిత సంస్థలలో దాదాపన్నియును, ఈటిసభ జరుపుటకై ఆమోదించెను మొన్న బుధవారము నాడు వివేక వర్ధనీ థియేటరునందు జరిగిన ప్రచండ సభ యిదియే

ఈసభ కధ్యక్షత వహించిన పండిత చౌధరీ దిగంబరు దాసుగారు తమ ప్రారంభోపన్యాసమునందు ఈ రక్షకశాఖ యొక్క విచిత్రపు గస్తీ వలన ఎట్టి యిక్కట్టులు కలుగుచున్నవో అందువలన దేశాభివృద్ధి యెట్లు ఆటంక పరుపబడు చున్నదో, వివరించి యున్నారు అధ్యక్షులు సూచించినట్లు ఈగస్తీని జారీచేయుటకు కారణములేవియో తెలుపబడలేదు మం శాసన సభనుండి వెలువడు ప్రతి శాసనమునకును, చట్టములకును, అమలులో నుంచుటకుగల కారణములు తెలుపబడు చుండగా ఈగస్తీని ఇట్టి విపరీత పద్ధతి ఆచరణలోనికెందుకు తేబడెను? ఇతవరకాచరణలోనున్న చట్టములను ప్రజలుల్లంఘించిరా? లేక బ్రిటిషు ఇండియాలో అర్డినెన్సులు ఆచరణకు తేబడలేదా యని పాలకులు చెప్ప వచ్చును అర్డినెన్సులు అసాధారణ పరిస్థితులయందే అమలులో నుంచబడును అప్పుడైనను ఆ నెలకన్న హెచ్చుకాలము కాదు కాని ఈ ౫౩ నిషాను గల గస్తీ అట్టిదికాదు ఇదియెంత కాలము వరకుండునని చెప్పుటకు వీలులేదు దీనిని నుంచుట లేక రద్దుచేయుట ప్రభుత్వమువారి దయాధర్మములపై ఆధారపడి యున్నది కాని శాసన బద్ధమైనదని యూహింపబడు చున్నది

ప్రజల రాజకీయోద్యమములందు పాల్గొనకుండునట్లీ గస్తీజారీ చేయుటకు దాదాపు ఎనిమిది సంవత్సరములకు మున్నే మహాఘనత వహించిన శ్రీనిజాం ప్రభువుగారు తమ యనుజ్ఞలేనిది రాజకీయసభలేకాని, రాజకీయ పర్యవసానము కలిగించునట్టి సభలేకాని, జరుపరాదని ఫర్మాను ప్రసాదించిరి కదా! ఇట్టి నిర్బంధము బడగా విద్యా, సాంఘిక విషయిక సభలకు కూడ నిరోధము కలిగించుటకు అవసరమేమి కలిగెను? శాంతికి భంగము కలిగించునట్టి పరిస్థితులు యేర్పడెనా? ప్రజలు ప్రభుత్వమునకు వ్యతిరేకముగ ప్రయత్నములు కొనసాగించిరా? పూర్వమునుండియు వినయ విధేయతలతో నున్నట్టియు, ముందుకూడ తమ ప్రభువుకై ప్రాణములను కూడ అర్పించుటకుద్యుక్తులుగ నున్నట్టియు ప్రజలు, ప్రభుత్వమునకు వ్యతిరేకముగ ప్రచారమెట్టుచేయుదురు? ఇది యసంభవము అటులగుచో ప్రజలపై ప్రభుత్వము వారికీ మనుమానమేల? ఏదేని యనుమానమే ప్రజల వాక్స్వాతంత్ర్యమరికట్టుటకు కారణమైయుండ నోపునా? ఉన్నచో వివరించుట బాగుకాదా?

ఒకానొక కవీశ్వరుడు చెప్పినట్లు ఒకనిపై విశ్వాసముంచినచో అతడు విశ్వసింపబడుటకు వీలగును (Trust begets trust) ప్రభుత్వము ప్రజలను విశ్వసించిన ప్రజలుకూడ ప్రభుత్వమును విశ్వసించెదరు అపుడు ప్రభుత్వమునకును, ప్రజలకును, తండ్రికొమారులవలె అన్యోన్య సంబంధమేర్పడును తండ్రికొమారులకు వారికిగల కష్టనిష్ఠురములగూర్చి చెప్పుటకు స్వాతంత్ర్యమొసగినంతనే కొమారులు అల్లరిపిల్లకాయలు కాజాలరు అటులేమైనచో తండ్రి కేవలకుగల అసాధారణాధికారముచే పిల్లల శిక్షించగలడు కాని, "నాకు తెలుపనిది, లేక అనుమతి పొందనిది, మాట్లాడకుము" అని తండ్రి ఆజ్ఞాపించిన అది అప్రశస్తముగను, అన్యాయముగను, ప్రపంచమునకుదోపక మానదు

వివేకవర్ధనియందు జరిగిన గొప్పసభవలన ప్రజలైక్యకంఠముతో నేమి కోరుచున్నారో ప్రభుత్వము వారికి విశదము కాగలదు. వారు కోరుచున్నది తమ ప్రాథమిక హక్కును, జన్మహక్కును, అగు వాక్స్వాతంత్ర్యము మాత్రమే ఈ కొలదిపాటి హక్కైనను ప్రజలకు లేకున్నను, ప్రభుత్వముగూర్చి దురభిప్రాయపడుటకు కారణములేర్పడునేమో లేక అల్లరి పిల్లకాయ లగుటకు వీలగునేమో, ఎవరు చెప్పగలరు? బ్రిటిషుఇండియాలోవలె ప్రభుత్వమువారికిని ప్రజలకును తీవ్రమగు భేదభావము బయలుదేరకుండసర్వవిధలుముల ప్రయత్నించుట ఈ సమయమున అవసరమని తలంపని వారెవరుందురు! కనుక దయామయులును విద్యాప్రియులును, దేశము సర్వతోముఖాభివృద్ధి నొందవలయునని కోరుచు నిరంతరము ప్రయత్నించుచున్నట్టియు, ప్రభుత్వము వారీ ౫౩ నిషాను గస్తీని వెంటనే రద్దుపరచెదరు గాక! ప్రపంచమునందు స్వదేశ సంస్థానములలో నాయకమణి అనగల కీర్తిని ఇనుమడింపజేయుదురుగాక!



సంస్థానాధిపతుల వైఖరి

వీరిలో పలువురికి ఫెడరలు విధానమే తెలియదట

ఇండియన్ డెయిలీమేలు పత్రికకు ఒల్సను గారిట్లు వ్రాయుచున్నారు —

"రౌండుటేబిలు సమావేశములో దేశభక్తిని సూచించెడి ప్రసంగములను సంస్థానాధీశులు గావించినపుడు, వినినవారికి వీరు ఒడంబడిక కుదుర్చుకొను నప్పటి కెంతయో పని జరుగవలెనని తోచెను ఫెడరేషనను పేరు గల సంయుక్త విధానమును సంస్థానాధీశు లామోదించుట యొకటి ఇట్టి వాగ్దానమును చెల్లించుట మరియొక్కటి బ్రిటీషు భారతీయు కన్నను, సంస్థానాధీశుల మధ్య సాంఘిక సమస్యవిషయమై ఎక్కుడు భేదాభిప్రాయములు గలవు ప్రస్తుత స్థితిగాంచిన, సంస్థానాధీశులలో పలువురకు ఫెడరల్ విధానమనిన నేమియో తెలియదని గోచరమయ్యెను సంస్థానాధీశులకును బ్రిటిషు ఇండియా ప్రతినిధులకును మధ్యజరిగెడి సంప్రతింపులు గాంచిన, ఒకవంక ఫెడరల్ విధానమును నిర్ణయించు తలంపున్నను, వేరొకవంక పరస్పర సంబంధము లేని సలహాలును, ఆలోచనలును పొడగట్టుచున్నవి సంస్థానాధీశులకు, కట్టుదిట్టములు లేని ఫెడరేషను కావలయును దానియందు వారు సంపూర్ణముగు పరిపాలనపు హక్కుల ననుభవింపవలయును బట్లరుకమిటీవారియెదుట వీరు వెలిబుచ్చినకోర్కెలన్నియు ఫలింపవలయును ప్రస్తుతసమయమున సంస్థానాధీశులకు ఫెడరల్ ప్రభుత్వమువిధానము గూర్చి అతి సంకుచితాభిప్రాయములు గలవు. అది ఎటులుండవలయునో, దాని నెటుల నిర్మింపవలయునో, యను విషయమై వీరి కేమాత్రము విశాలదృష్టి గనుపింపదు"

ప్రధాన మంత్రిగారికిని వైస్రాయిగారికిని, శాస్త్రి, జయకరు గార్లకును బర్మా భారతీయ వాణిజ్య సంఘము వారును, నాటుకోటి చెట్టి సంఘము వారును తమ ప్రతినిధులు వచ్చువరకు బర్మా విభజనముగూర్చి ఆలోచింప గూడదనికేబిలు ద్వార వార్తనంపిరి

బార్డోలీ రైతుల త్యాగము

సత్యాగ్రహము విరమింప కుండుటకు రైతులు కృతనిశ్చయులై యుండుట

రైతులు తమ పశువులు వేలము వేయబడినందులకు భగవంతునికి కృతజ్ఞత తెలుపుచున్నారు

సర్ లాలూభాయి శ్యామలదాసుగారు తెలిపిన విషయములు

ఇకముందు పోలీసువారే అధికారము చలాయించెదరా?

బార్డోలీ తాలూకా ప్రజలు 1928 సం॥ రములో సత్యాగ్రహము సలిపిన కారణమున నిపుడువారు త్యాగమునకై సర్వ సన్నద్ధులై యున్నారు బార్డోలీలోని పట్టేదారులేకాక, బ్రాహ్మణులు, రైతులును బార్డోలీ సరిహద్దులను దాటి బడోదా సంస్థాన సరిహద్దులలో నివాస మేర్పరచు కొని యున్నారు కొందరు తమ బంధువుల గృహముల లోను మరి కొందరు అరణ్యములలో గుడిసెలు యుండను నివసించు చున్నారు వర్తకులు కూడ నిదేతీరున గలరు వీరిపంతము చెల్లువరకును తమ సత్యాగ్రహమును విరమింపమని నుడువుచున్నారు.

గరేలిన గ్రామమునకు బార్డోలీ తాలూకా ఒమేదారు తన యుద్యోగులతో సహా వచ్చి రైతులను భూమిపన్ను నొసగుటకు కష్టపెట్టెను సంస్థానములోని గ్రామ పటేలు వీరిని ఆటంకపెట్టెను. సంస్థానాధికారులీ విషయమును కలెక్టరున కెరిగించిరి ఒక విచారణ సంఘ మేర్పరుప బడనది జమేదారుగారి విపరీత ప్రవర్తన వాఙ్మూలముల వలన తెలియును. స్థానికోద్యోగులు బ్రిటిషు ఇండియాకు వ్యతిరేకముగా నెట్టిచర్యనైకొన కుండ తమ క్రింది వారికి ఆజ్ఞ నొసగ నున్నారని తెలియు చున్నది గైక్వారు మహారాజుగారుకూడ సంధి షరతులకు విరుద్ధము గాకూడదని కోరుచున్నట్లు తెలియు చున్నది

బార్డోలీ తాలూకా సత్యాగ్రహాశ్రమమును పోలీసులు తమ స్వాధీనము చేసికొని దానిని పోలీసు ఠానాగా మార్చివేసిరి కొన్నిదినములకు పూర్వము ప్రభుత్వోద్యోగులు భూమిపన్ను కొరకు రైతులపై దౌర్జన్యము గనపరచిరి రైతులు తమ పశువులను కంచెలలోనికి పంపుచుండిరి ఒక కంచెలో 22 పశువులు దూడలతో సహా మేయు చుండగా వీనిని వేలమువేసి ఏడు వందల రూప్యములు గైకొనిరి, ఈ పశువులలో భూమిపన్ను యొసగిన వారివి గలవా లేవా యని కూడ విచారించలేదు దీనివలన ముందు భూమి పన్ను యొసగకుండుట కింకను ప్రచారము వృద్ధియగు చున్నది పై పశువులను ఒక జైనవర్తకుడు వేలములో కొని వానిని మరల రైతులకే యొసగెను. ఈ పశువులలో నొక రైతువి 2 పశువులుండెను ఆతడీవార్త విని సంతోషించి దేశముకొరకు తానును త్యాగ మొనర్చితినని యీ యవకాశము తనకు గలిగించినందులకు భగవంతుని కెంతయు కృతజ్ఞుడ ననియును నుడివెను ఇంతేగాక ఆతడు మిఠాయిని గూడ పంచి పెట్టెను

సర్ లాలుభాయి శ్యామల్దాసు ప్రకటన

ఇటీవల, గుజరాతులో బార్డోలీ బోర్సదు మున్నగు తాలూకాలందు పోలీసుల చర్యల నిరసించుచు గావింపబడిన ప్రకటనలకు ప్రభుత్వమువారొసగిన సమాధానమును తీవ్రముగా విమర్శించుచు సర్ లాలుభాయి శామల్దాసుగారు పత్రికలకొక ప్రకటన నొసగినారు కొంతకాలము క్రిందట తాను విషయమున సత్యాసత్యముల తెలిసికొనుటకై గుజరాతు సందర్శించి మోర్వకోటు నవుసారి గ్రామముల కేగి గాంచిన విషయములను వారు వివరించుచున్నారు వారీ విధముగ తెలిపిరి —

"పోయినసారి బార్డోలీ పోరాటములో సర్దార్ వల్లభభాయిగారి ఉపనాయకులొకరుండి పేరు తెచ్చించిన సర్భణ గ్రామము నిర్జనమై యున్నది సత్యాగ్రహి గ్రామమగు ఛావుని జనశూన్యమై పోలీసువారి నివాసస్థలమై యున్నది ఆ దినములలో చికిత్సాగారముగా నున్న నొకచిన్న గృహము, చుట్టు తోట, యిపుడు మారిపోయినవి, ఏమాత్రమూహాగల కమిషనరుగాని, కలెక్టరుగాని దీనిని ఆసుపత్రికో పాఠశాలకో ఉపయోగించి యుండును కేవలము లా ఆర్డరులనే పరదైవములుగా నారాధించు వారికి ఈరీతిని సహాయ నిరాకరణవాదుల చే కట్టబడు చున్నపని ధర్మసంస్థల నాశముజేయు సంకల్పముగా నుండవచ్చును కాని సంఘసంస్కర్తకు మాత్రమీ గృహమును పాఠశాలగానో ప్రయోజనకారి యగునట్లు చేయుట తప్పక సరియని తోచును మద్యశాలలను శాంతముగా పికెటింగు చేయుటకు వచ్చిన సంఘసేవకులు స్త్రీ పురుషులీ గ్రామమునందు గలరు నేనును భారతీయుడను మద్య బహిష్కర్తను దేశమునకు మద్యబహిష్కారావసరమునందు ప్రబల విశ్వాసముగల వాడనగుటచే యిట్లు తమస్వేచ్ఛ సహాయ పడలేక దైన్యమున సంఘసేవ జేయుచున్న స్త్రీపురుషుల జూచి గర్వించుచున్నాను. పికెటింగు ఆర్డినెన్సు యెందఱు ప్రభుత్వమిత్రులను దూరకృతము గావించినదో, యెందఱు తమ విధ్యుక్త సంఘసేవ జేయజాలక యున్నారో మద్య బహిష్కర్తగాని ఆంగ్లేయుడు గుర్తింప జాలడు"

శిస్తువసూలును గూర్చి ఉత్తరువులకు వేరు వేరు కలెక్టర్లు వేరువేరుగా వ్యాఖ్యానము చేయుచున్నారు. శిస్తుల నిరాకరణ ప్రమాణము స్వీకరించని గ్రామముల పైనను గూడ మొత్తముగా నోటీసులుజారీచేయ బడినవినాయకులగనున్నారను వారిపై ప్రత్యేకపు నోటీసులుజారీచేయబడినచోట్ల, కినిమూల ఉద్యోగులు పోలీసు సహాయమున సాధారపడుచున్నారు ఇంతేగాక ప్రభుత్వపక్షపాతులగు భూస్వాములపైనను నోటీసులు జారీకాగా వారు యదేమని ప్రశ్నించుచో ఇతరులకు పురోగాములగు నట్లుగా ముందు వీరుశిస్తు చెల్లింపవలెనను చున్నారు ఇట్టిచర్యలు ప్రజల చిత్తములందు ఆగ్రహమును ఆవేదనను పుట్టింపక మానవు అధికారము మెల్లగా రివిన్యూ ఉద్యోగులనుండి పోలీసుల చేతిలోనికి జారిపోవు చున్నది ప్రభుత్వమునకు నిష్పాక్షికతకును, సదుద్దేశ్యతకును గల నామము మాసిపోగలదు భూమి శిస్తుసమస్యలు గాని, ఆర్థిక పరిస్థితులుగాని వానికవి వేరుగ పరిశీలింప బడుటలేదు రాజకీయ ప్రపంచమున వానికి గల ప్రతిఫలమును బట్టియే పరిష్కృతములగు చున్నవి ఇప్పుడు ఉద్యమము కొన్ని తాలూకాలలోను,అందునను కొన్ని గ్రామములందును మాత్రమే ప్రజ్వలించి యున్నను కలెక్టర్లు ఈ విధముగా ప్రజలపై దౌర్జన్యము చేసి, వారిని చలచిత్తుల గావింపదలచుకొన్నచో యీ ఉద్యమము అన్ని గ్రామములకును వ్యాపించగలదు భూములను జప్తుచేసి విక్రయించిన ఇప్పుడున్న భూస్వాముల నెప్పటికిని వైరుల గావింపు దీర్ఘకాలమున శిస్తు వసూలు నందు నష్టము ప్రాప్తించును

కావలయును

అధికంతము మద్రాసు మెట్రిక్ పరీక్షోత్తీర్ణుడై బాలురకు విద్యుక్తముగ బోధించగల సమర్థుడగు హిందూ ఉపాధ్యాయుడు తక్షణామే కావలయును. ఇంగ్లీషు, ఉరుదూ, తెనుగు, భాషలు మూడవఫారముపరకు బోధించగలిగినవారికి ప్రాముఖ్యత నొసగబడును ముఖ్యముగా ఇంగ్లీషు, తెనుగుభాషలు బోధించవలెను అర్హతను బట్టి గ్రాంటుపొందు విద్యాశాఖ స్కేలుప్రకారము వేతనమీయబడును ఉపకారవేతనము బొందిన అనుభవజ్ఞులు గాని, ఇతర సర్టిఫికెట్లు బొందిన సమర్థులు గాని వెంటనే ఈక్రింది స్థలమునకు వచ్చి విచారించుకొనవలయును

గోలకొండ పత్రికా కార్యస్థానము
హైద్రాబాదు దక్కన్

నైజాములో ఆంధ్ర నాటక రంగము

(నాట్య కళా కోవిదుడు)

(౧)

ఈ. పందిరి క్రిందనుంట, మతిభార్యబహిష్ఠ, ఒచేరిలో జమా బంది. చెవిక్షోభణంబు, ఘనవర్షము, నల్లనిరాత్రి, పిధిలో నందరనుండుచు నేకలిడు నప్పులకోపటి, చాలికివ్వి, యే మందును! దంద్రియాద్ధికము. నాదినమంతయు తటస్థమాయె'హా!

అని యొకానొక గ్రామకరణ మేడ్చినాఁడని. యొకా నొక పూర్వకవి వర్ణించినాడట! కాని, యాపూర్వ కవి యెవ్వరో నైజామునందలి నేఁటి యాంధ్ర నాటకరంగ స్థితిని తన దివ్యదృష్టిచే గమనించి యీపద్యము, నవ్యాపదేశముగా వ్రాసియుండునని మాయూహ.. ఏలనన ? బరాధీనత, పరభాషా ధిక్యత పరవేష సమాదరణము, పర సాంప్రదాయ సౌముఖ్యము, అశక్తత, ఆత్మభాషా నిరసనము, ఆత్మవేష విముఖత, ఆత్మ ధర్మ విసర్జనము, మొదలగు ననేక కష్ట పరంపరలలో గాసిఁజెందుచున్న నైజాము తెనుఁగు సోదరుల పాలిటికిఁ—బూర్వోక్త గ్రామ కరణము బాకీఁ దంద్రి యాద్ధికము తటస్థించినట్లే నేఁటి నైజాము తెనుఁగు నాటక సమాజములు ఘటించియున్నవి.

ఈ వ్యాసముయందు నాచే విమర్శింపబడబోవు నాటక సమాజము లెట్టివో తొలుత కొంచెము వివరించవలసి యున్నది. అప్పుడప్పుడు బ్రిటిషు దేశమునుండి వచ్చుచు బోవుచు నుండు నాటక సంఘములకును, ఈ విమర్శనమునకును ఎట్టి సంబంధమును లేదు. ఈ నిజామునందే పెక్కేండ్లనుండి వృద్ధిజెంది, యీ భూమినే తమకు ప్రధాన విహార స్థానముగా నొనర్చుకొని యుండే నెలకొక యూరుగా భ్రమ్మరుచు, నాటక ప్రదర్శనమే, జీవనముగ, నాటకమే కుటుంబవృత్తిగ సంచరించు నేయాంధ్ర నాటక సమాజములు కలవో వానినిగూర్చి మాత్రమే యీవ్యాసములయందువిమర్శింతును. ఇవి సాధారణముగా రాజధాని [హైదరాబాదు సికింద్రాబాదు] నగరములందు దమ మొగములను జూపింపవు. మరి „విపులాచపృథ్వీ" యని భవభూతి చెప్పినట్లు నిజాము రాష్ట్రమునందలి తాలూకా గ్రామములందును అప్పుడప్పుడు జిల్లా గ్రామములందును, విశేషించి మారుమూలలకును, మధ్యారణ్యజన పదములందును, రైలు మార్గమునకు దూరస్థ ప్రదేశములందును, ఏకాంత శౌర్యముతో విజృంభించుచుందును. —ఇట్టి సమాజములేయీ వ్యాసములకు లక్ష్యములు.

ఇచ్చట నొక సంశయము కొందఱ కొదవవచ్చును ఏమన రాజధానిలో నడుగిడ సాహసింపని, యీ యాంధ్ర నాటక సమాజములకు, నూఱు దేశలు కేవలముననగదా! ఇట్టి యానాడిక సంఘములకొఱకు, ఇన్ని కాగితములను, ఇంత సిరాను ఏల వ్యయము సేయవలె! సమాధానము వినుఁడు! రాజధానిలోని ప్రదర్శనములను జూచెడి ప్రేక్షకుల సంఖ్య వేలకొలది మాత్రమే రాష్ట్రమంతయు సంచరించెడి యీ నాటకముల ప్రదర్శనములను జూచెడి ప్రేక్షకుల సంఖ్య లక్షలకొలది యుండును. రాజధానిలో నాగరికత హెచ్చు, విద్యావ్యాసంగము విపులము. నిరక్షరులు ఘనము, రాష్ట్రమునందలి జానపదులయందెల్ల నాగరిక శూన్యులు, తెల్లతెల్ల వారలిందరు, కల్లనివల్లె నెల్లపుడు విశ్వసించు నిష్కల్మష స్వభావులే జానపదులు. ననాగరికతయును చేరిటి కీలలే ... భక్తినమునకు పాత్రమైనదకు, నిత్యరోగనిత్యక్... మనుచున్న సాధువులే జానపదులు. ... నిడాను ... తేను. ... సుబ్బులు మాదభేదు వీరి కొల్లలు ... గొనెను బూమ్రు తెల్లమొత్తభేదు అంద్రి తాతలు ... అర వెర మట్టుకొన్న జనము. చున్న యే సనాతన భారతీయ పూర్వ సాంప్రదాయము లు కలవో, అవియే యీ జనపదుల నైతిక జీవము నంకను నాశించుచున్నవి అట్టి అమాయకులగు నిజపదములందుబోవ చుడి యీ నాటకసంఘము 'లెట్టు' ప్రవర్తించుచున్నవి? ఎట్టి నీతులను బోధించుచున్నవి?

నాటకరంగమునకు గల శక్తి యెట్టిదో యూహింపగలిగితిరా? పది పాఠశాలలకన్నను పదిపదుల గంథాలయవ్యాసములకన్న, నొక్క నాటక ప్రదర్శనము బలతరమైనది. పాఠశాలలయందలి బోధ నిరాకారము, నాటక రంగముపైని బోధ సాకారము. అదినిర్జీవము, ఇది సజీవము. అది పరోక్షము, ఇది ప్రత్యక్షము. వేయేల? లక్షల కొలది ప్రజలలో నొక్కసారిగ ప్రచండ సంచలనము గలిగించి వారిని మంచి మార్గమునకో చెడుమార్గమునకో త్రిప్పగల యమోఘశక్తి నాటక రంగమునకు గలిగియున్నట్లు లోకమునందు మఱెద్దానికిగూడ లేదు. కావున ఏ నైజామాంధ్ర నాటక సంఘములు తెనుగునాడునందు జ్ఞానదీపికలను బ్రసరింపజేయుచున్నవో లేక యజ్ఞాన తమసమును విరజల్లుచున్నవో సౌజన్య శాశీల్య సాద్గుణ్య సత్యశౌచ్యాదులను బోధించుచున్నవో లేక దురిత దూషిత దురంత దుర్వ్యసన పరంపరల నుద్ఘాటించుచున్నవో మంజుల కుసుమలతా శోభితములగు నుద్యానములవలె పరిమళ వాయువులను వీచుచున్నవో లేక మహామారి కలరా ప్లేగుజాడ్యములవలె ఘోర విషవాయువులను వ్యాపింపజేయుచున్నవో ఇవి ఘనతజెందిన శ్రీ శ్రీ శ్రీ నైజాముపంటివారి దేశమునకును ఆంధ్రుఁజంటి జాతికిని అలంకార ప్రాయములో లేక అంటరాని మచ్చలో అరసికొనుట ప్రత్యాంధ్రునికి ముఖ్యకర్తవ్యమై యున్నది. ఈ విధి నైజామాంధ్రునికే కాదు నైజాము ప్రభుత్వమునకు గూడ విశేషము గలదు. ఏలయన ప్రజల దేహారోగ్యము గోరి ప్రభువు తన రాజ్యమునందలి నేయి ఓషధులు లవణము మొదలగు పదార్థముల క్రయవిక్రయముల దవ శాసనములచే నెట్లు నిర్ణయించి యెట్లు నిర్బంధితములుగా నుండునట్లు జాగ్రత్తపడునో అట్లే ప్రజల మానసికారోగ్యము కొఱకు గూడ గొన్ని శాసనములను అచరణమునం దుంచుకొనును. కాని నిజామాంధ్రుల మానసికారోగ్యము దెసఘనతగాంచిన శ్రీ నిజామువారి కృపాకటాక్షము కింకను బ్రసరింపబడకుండుట రాష్ట్రీయుల దురదృష్టాగ్రగణ్య మని చెప్పవలసియున్నది

ఈ దురదృష్టమునకు కారణభూతములైన పరిస్థితులెల్ల మాకు విశదములు. ఆంధ్రము రాజభాష కాదు. అది ప్రభుని యాస్థానమునుండి బహిష్కృతమయినది, బహిరంగ సభలనుండి పారద్రోలబడినది. పాఠశాలలలోని బల్లల క్రిందబడి మాళిభూషణితమయి యున్నది. బజారులలో నేకాంతముగ. సరసముగ, నిరావృతముగ నాగరికముగ భయభ్రాంతిగ అజ్ఞాతముగ సంచరించుచు గుడిసెలలో గుప్తమయి కంరగత ప్రాణముగ జీవించుచున్నది,

అంధ్ర. భ యువతల నింటటి ధుఃఖాదర .. ప్రబలియున్న. దు ఇక నాంధ్ర నాటక సంఘము లెట్లు ప్రవర్తించుచున్నవో ఆంధ్రులకవి యెట్టి యుపకారాపకారము లాచరించుచున్నవో కనుఁగొను శ్రద్ధ ప్రభుత్వమున కెట్లు కలుగును? కాని ఘనతజెందిన శ్రీ నిజాము ప్రభుత్వ మిప్పటికైన నీయాంధ్ర నాటకరంగ వైఖరిని గూర్చి శ్రద్ధ నొకింత పూనుదురని మా విన్నపము. ఏలనన కేవలము మాంధ్రభాషా ప్రాధాన్యము గూర్చిన సమస్యకాదు. ఈ నాటకరంగమునుగూర్చి దానిబట్టి ఆంధ్రుల నైతిక మానసిక పురోభివృద్ధినిగూర్చిన సమస్య. రాఁబోవు వ్యాసములన్ని ప్రదర్శనములన్నియు నీతిగూర్చి వ్రాయుదును.

దాశరథి

[illegible] 880 పుటలు

శ్రీ [illegible] శ్రీ [illegible] తెలుగు [illegible] శ్రీ [illegible] గ్రంథము. [illegible] వేదాంతము, [illegible] గ్రంథరాజము. [illegible] గ్రంథములు, [illegible]

[illegible] గ్రంథ [illegible] ప్రకటింపలేదు.

[illegible] [illegible]

కృష్ణాపుష్ప సంవాదము

లేక

గయోపాఖ్యానము

ప్రాచీనకవియు [illegible]

[illegible] సంవత్సరముల క్రిందటి కవియు

నగు

[illegible] ప్రణీతము.

ద్విపద కావ్యము

పుటలు— (౮౦) వెల. (౦-౯-౦)

శ్రీ [illegible] కవులచే పరిష్కరింపబడినది

దొరకుస్థలము—గోలకొండపత్రిక ఆఫీసు

[illegible] హైదరాబాదు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్. మూర్తిరబ్బర్ స్టాంపు మేకరు

గౌలిగూడ

2 నా. శారిశంకరవర్మ రెసిడెన్సీబజారు

3టి ధర్మయ్యాచార్యులుగారుభువనగిరి నల్లగొండ

P in ed blish G. Ramakr na Reddy at G akonda Power Press, Hyder bad Dn. Editor K. Balakrishna Reddy.